కర్నూలు | నంద్యాల

వార్త

30 డిసెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## పట్టు వస్త్రాలు సమర్పించిన.. ఎమ్మెల్యే కోట్ల

**డోన్ రూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :**
డోన్ సబ్ డివిజన్ పరిధిలోని బేతంచెర్ల మండలం లోని ఆర్ఎస్ రంగాపురం శివారూలలో మద్దిలేటి స్వామి వారికి ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని డోను ఎమ్మెల్యే ముక్కోటి బ్రహ్మోత్సవాలు ప్రారంభించి, వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు ఘనంగా ముక్కోటి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి ,ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఎం. రామాంజనేయులు మరియు ఆలయ సిబ్బంది ఆయనకు ఆయనకు పురోహితులతో కలిసి వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి అమ్మవార్ల దీవెనలు అందుకున్నారు. గందోత్సవ కార్యక్రమం నిర్వహించిన ఉప కమిషనర్ మరియు మాజీ చైర్మన్ ఎల్ల నాగయ్య.. బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విశ్వక్సేన ఆరాధన, హోమ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి అమ్మవార్లకు గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దీక్ష ఫలించింది..!

**: ఆదోని గడ్డపై వెల్లువిరిసిన సంబరాలు**

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :**
ఆదోని ప్రాంత ప్రజల దశాబ్దాల కల, నెల రోజుల సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు ఫలించింది. పరిపాలనా సౌలభ్యం కోసం ఆదోని మండలాన్ని ఆదోని1, ఆదోని2 మండలాలుగా విభజిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పోరాట పటిమ.. ప్రజా విజయం ఈ విభజన ఊరికే రాలేదు. న్యాయమైన విభజన జరగాలని, పాలన ప్రజలకు చేరువ కావాలని కోరుతూ గోపాల్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఈ ఉద్యమానికి ఊపిరి పోసింది. ఆయనతో పాటు 16 గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి పోరాడారు. నెల రోజులుగా సాగుతున్న ఈ ఉద్యమం నేడు విజయ తీరానికి చేరింది...ప్రభుత్వ నిర్ణయం సంబరాలు ..మంత్రి అనగాని సత్యప్రసాద్ క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ తీపి కబురు తెలియగానే ఆదోనిలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీనివాస్ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రజలు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. 16 గ్రామాల ప్రజల గొంతుక వినిపించింది మా పోరాట కృషి ఫలించింది" అంటూ బసాపురం వెంకటేష్ చౌదరి మరియు ఇతర నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాము ఎల్లప్పుడూ ముందుంటామని వారు భరోసా ఇచ్చారు



## ఆదోని మండల విభజన కూటమికి..
## "భూమా రాంగ్".. కానున్నదా..!?

**ఆదోని మండలం విభజన గత నెల రోజుల నుండి ఆదోని రూరల్ గ్రామాల ప్రజల ఆందోళనలతో అట్టుడికి పోయింది సోమవారం పునర్విభజన వ్యవహారాల రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదోని విభజన ప్రకటన తో ఒక్కసారిగా ఆదోని పట్టణంలో ర్యాలీలు తో అట్టుడికి పోయింది ఆదోని I ఆదోని 2 ఆదోని మండలాలని విభజిస్తున్నట్లు ఈ ఉత్తర్వులు ఒకటవ తారీఖు నుండి అమలులో వస్తాయని ఆయన స్పష్టం చేశారు దీంతో పెద్ద హరివనం మండల కేంద్రం కావాలని ఆందోళన చేస్తున్న ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెద్ద హరివనం గ్రామం మండల కేంద్రంగా చేయాలని కోరుకున్న వారిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.**






**ఆదోని విద్య డిసెంబర్ 29 ప్రభాతవార్త :**
ఆదోనికి గతంలో ఎంతమంది ఎమ్మెల్యేలుగా ఉన్న పెద్ద హరివనం దాని చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి పాటుపడలేదని అయితే ఎమ్మెల్యే పార్థసారథి అసెంబ్లీలో మాట్లాడుతూ ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని గట్టిగా డిమాండ్ చేయడంతో రెండు మండలాలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని ఆదోని కేంద్రంగా ఒక మండలం పెద్దారివాణం మండల కేంద్రంగా మరో మండలం చేయాలని తాము తమ గ్రామానికి కేవలం 10 కిలోమీటర్ల పరిధిలోని ఉన్న గ్రామాల తో జాబితాను తయారుచేసి తాము అధికారులకు పునర్విభజన కమిటీకి అందజేశామని కానీ ఎప్పటికీ తమ పెత్తనం కొనసాగాలని ఉద్దేశంతో కొంతమంది అధికార పార్టీ నాయకులు కుట్రలు చేసి అధికారులపై ఒత్తిడి తెచ్చి నానాపురం చాయి దాణాపురం బసాపురం వంటి దూరంగా ఉన్న గ్రామాలను కూడా పెద్దారివాణంలో కలపాలనే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపి పెద్దరివాణం మండల కేంద్రం కాకుండా కుట్రకు తేరే లేపారని నాయకులు అన్నాడు పెద్ద హరివాణం మండల కేంద్రానికి దూరం ఉన్న గ్రామాలను కలపాలని మేము కోరుకోలేదని ఎమ్మెల్యే పార్థసారథి కృషి వల్ల ఎన్నో ఏళ్ల నుండి పెద్ద హరివాణం మండల కేంద్రం కావాలని కోరుకునే వారికి కోరిక తీరేతరుణంలో అధికార పార్టీలోని కొంతమంది పెద్దలు కుట్రజేసి మండల కేంద్రంగా పెద్ద హరివనాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుపడ్డారని రాష్ట్ర కురువ సంక్షేమ సంఘం చైర్మన్ దేవేంద్రప్ప ఆరోపించారు తమకు ఆదోని మండలం ఉన్నప్పుడు గ్రామంలో ప్రజల సమస్యలను ఇక్కడ పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దారివాణాన్ని మండల కేంద్రం తీసి తీరుతామని ఆయన అన్నారు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ తమకు జిల్లా కావాలని అలాగే పెద్దారివాణం మండలం కావాలని తాము ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇదిలా ఉండగా శనివారం నుండి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న గోపాల్ రెడ్డి మంత్రి ప్రకటనతో దీక్షను విరమించారు దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ మండల విభజన తిరిగి తిరిగి అధికార కూటమిలో మరింత చిచ్చు రగులుతుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు

## విచారణతో న్యాయం

**: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 101 ఫిర్యాదులు**

**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం అందించడమే లక్ష్యంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు నగరంలోని కొత్తపేటలో ఉన్న కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 101 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకుని చట్టపరంగా విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, శ్రీనివాస నాయక్, రామయ్య నాయుడు పాల్గొన్నారు.



## ఆదోని జిల్లా సాధనకు
## ఉద్యమాలు ఉధృతం..!

**: స్థానిక సంస్థల ఎన్నికల బహిష్కరణకు హెచ్చరిక..**
**: కలెక్టరేట్ ముట్టడి విజయవంతం ..**
**: అభివృద్ధి కోసం ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్**



**కర్నూలు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**
ఆదోని జిల్లా సాధన కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్ వద్ద ఐదు నియోజకవర్గాల విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీగా ముట్టడి నిర్వహించారు. ఆదోని జిల్లాగా ప్రకటించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఉదయ్ తిరుమలేష్, ఖాజా రమేష్, ఉదయ్ కృష్ణ, ఆఫ్రిది, రఘు, దస్తగిరి, అఖండ మాట్లాడుతూ ఆదోని ప్రాంతం వెనుకబాటుకు ప్రధాన కారణం పరిపాలనా నిర్లక్ష్యమేనని పేర్కొన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో కరువు, వలసలు, నిరక్షరాస్యత సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రమాదాలు, గర్భిణీల మరణాలు, గుండెపోటు కేసులు తగ్గాలంటే వైద్యం, విద్య, వ్యవసాయం బలోపేతం కావాలని అన్నారు. ఇందుకు ఎల్ఎల్సీ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి, సమాంతర కాలువ వంటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో విద్యారంగ అభివృద్ధి, హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్సిటీ ఏర్పాటు, టెక్స్టైల్ పార్క్ నిర్మాణం, పత్తికొండలో జ్యూస్ ఫ్యాక్టరీ పూర్తి చేయాలని కోరారు. అలాగే జాతీయ రహదారులతో అనుసంధానించే సూపర్ ఎక్స్‌ప్రెస్ హైవే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. తోపులాట అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. సిరి సంఘ నాయకుల వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు సీమ కృష్ణ, భాస్కర్, రవి తదితరులు సంఘీభావం తెలిపారు.



## విజయ పాలడేయిరీ వద్ద.. ఉద్రిక్తత..!

- **విజయపాల డేయిరీ వద్ద భారీగా పోలీసు బలగాలు**
- **నంద్యాలలో విజయపాల డేయిరీ డైరెక్టర్ పిపి మధుసూధన్‌రెడ్డి హౌస్ అరెస్టు**
- **పిపి మధుసూధన్‌రెడ్డి ఇంటికి చేరుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**
- **నంద్యాలలో రాజకీయ వేడి పెంచిన పీపీ మధుసూధన్‌రెడ్డి వ్యహారం**




**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
విజయ పాల డేయిరీ డైరెక్టర్ల సమావేశాన్ని అడ్డుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని విజయడేయిరీ డిస్ప్యూట్ రిజల్యూషన్ కమిటీ జరగకుండా పక్కా కుట్ర జరుగుతుందని విజయపాల డేయిరీ డైరెక్టర్ పీపీ మధుసూదన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయపాల డేయిరీపై తుది నిర్ణయం కమిటీదేనని యాజమాన్యం స్పష్టం చేస్తుంది. ఈసందర్భంగా పాలడేయిరీ డైరెక్టర్లు సమావేశానికి వెళ్లకుండ పోలీసులు అడ్డుకున్నారు. డైరెక్టర్ పీపీ మధుసూదన్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేయడంతో మధుసూదన్‌రెడ్డికి ఇంటికి వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణరెడ్డి, వైసీపీ నేతలు భారీగా చేరుకున్నారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదు.! చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే చుస్తు ఊరుకోం చట్టపరంగా వస్తే పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. పోలీసులను అడ్డంపెట్టుకొని భయపెట్టే ప్రయత్నాలు సాగవని కాటసాని హెచ్చరించారు. ఇది అధికార దురహంకారానికి పరాకాష్ఠ అని వైసీపీ నేతల హెచ్చరిక అని పేర్కొన్నారు. కమిటీనే నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర అరోపణలు గుప్పించారు. ముత్యాలపాడు పాల సొసైటి విచారణపై అన్చితి. విచారణ వాయిదా వేయాలన్న అలోచన వెనక అంతర్యం ఏంటి.? అన్న చర్చ నడుస్తున్న వైనం. ఈవ్యవహారం ఎటు దారితీస్తుందోనన్న ఉత్కంఠ రేపుతోంది.

## గంజాయి రవాణా చేస్తున్న.. ముద్దాయిలు అరెస్టు

**నందికొట్కూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని కెజి రోడ్డు పక్కన గల చాటలమ్మ, పోరకలమ్మ గుడి వద్ద ఉన్న రాయల్ గ్రీన్ సిటీ వెంచర్ వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తుండగా రాబడిన సమాచారంతో పట్టణ సి.ఐ. వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బందితో వెళ్ళి గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను,వారి వద్ద ఉన్న గంజాయి, మరియు నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ.తెలిపారు. సోమవారం పోలీసు స్టేషన్ ఆవరణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.మాట్లాడుతు ముద్దాయిలు కావేటి నాగశేషాద్రి (ఆత్మకూరు), షేక్ మసూద్(నందికొట్కూరు), కుమ్మరి హోరినాథ్(నందికొట్కూరు), అనంత చిన్మయానందగౌడ్(శాతనకోట) చెందిన నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 2100 గ్రాములు గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, మరియు రూ.3వేలు నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సి.ఐ. తెలిపారు. జిల్లా ఎస్పీ సునీల్ షారోన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని, గంజాయి, మత్తు పదార్థాలకు చిన్న వయస్సు కలిగిన వారే అధికంగా ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా పెట్టాలని, అసాంఘీక కార్యాకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ కేసులు, రౌడీ షీటర్లుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని సి.ఐ.తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రశేఖర్, ఎఎస్సై రామచంద్ర, కానిస్టేబుల్ యు.బాల కృష్ణ, కె.చిన్న, చెన్నరాయుడు, హోంగార్డ్స్ సతీష్, గోపాల్ పాల్గొన్నారు.



## ప్రతి అర్జీని నాణ్యతగా.. పరిష్కరించాలి

**: రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం**
**: ఫైళ్ల నిర్వహణ పూర్తిగా ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలి : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
ప్రజల నుంచి వివిధ శాఖలకు అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ అర్జీలు పెండింగ్ కాకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒకే అంశంపై పునరావృతంగా అర్జీలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు ఆడిట్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యను నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి శాఖలో పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, రికార్డులు, నివేదికలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖలో ఫైళ్ల నిర్వహణ పూర్తిగా ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ భౌతిక ఫైళ్ల నిర్వహణ ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే ప్రతి కార్యాలయానికి సంబంధించిన ఈపీటీఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో అవసరమైన డాక్యుమెంట్లను నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. కొన్ని శాఖల్లో డాక్యుమెంట్ల అప్లోడ్ పురోగతి తక్కువగా ఉందని, వారం రోజుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన పని వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



ప్రభుత్వ ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్‌లో భాగంగా రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రెవెన్యూ క్లినిక్ నిర్వహణను పరిశీలించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, అనూరాధ, సునీతా బాయి, నాగ ప్రసూన అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తుంబంలో అధ్వానంగా.. తయారైన రోడ్లు

**: పట్టించుకోని ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు..**
**: వైసిపి నాయకుల ఆగ్రహం**

**పెద్దకడబూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**
మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో ఆదోని మాధవరం ప్రధాన రహదారి నుండి శ్రీ గంగాభవాని దేవి దేవస్థానం వరకు వెళ్లే రోడ్డు ఎక్కడపడితే అక్కడ గుంతలు పడి అధ్వానంగా తయారైన ఆర్ అండ్ బి పంచాయతి అధికారులు పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కెపి ఎల్లప్ప బొడ్డన్న బ్రహ్మయ్య మాదేవ్ కడుబూరిలు విమర్శించారు సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గుంతల పడిన రోడ్డుపైకి చెరువు నీరు రావడం వల్ల వాహనదారులు ప్రజలు రావడానికి ఇబ్బందులు పడుతుండడంతో చెరువు నీరు రాకుండా రోడ్డు కిరువైపులా కాల్వ తీయించామని ఈ రోడ్డు విషయమై గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టి తీసుకెళ్లినా ఎవరు పట్టించుకోవడంలేదన్నారు ప్రజలతోపాటు గంగాభవాని దేవస్థానానికి వెళ్లే భక్తులకు కూడా ఈ రోడ్ వెంబడి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు



## చంద్రబాబును కలిసిన టిడిపి మండల అధ్యక్షుడు జి మల్లికార్జున

**పెద్దకడబూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని టిడిపి మండల అధ్యక్షుడు జి మల్లికార్జున జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మతో కలిసి విజయవాడలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పెద్దకడబూరు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సీఎంను కలవడం జరిగిందన్నారు తమ సమీప బంధువు చిన్నమ్మ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో భేటీ అవ్వడం సంతోషంగా ఉందన్నారు మండలంలో కార్యకర్తలు అందరిని కలుపుకొని టిడిపి బలోపేతానికి కృషి చేయాలని సీఎం సూచించారన్నారు సీఎంతో పాటు మరి కొంతమంది పార్టీ పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు

## పాఠకుల హృదయాలలో.. నిలిచిన వార్త

**గోనెగండ్ల.డిసెంబరు,29, ప్రభాతవార్త**
పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొన్న జాతీయ తెలుగు దినపత్రిక అని గోనెగండ్ల మేజర్ గ్రామ సర్పంచ్ పి.హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్,సంచివాలయం సిబ్బంది జ్యోతి అన్నారు.గురువారం వార్త 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పి.హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్,జ్యోతిమాట్లాడుతూ ప్రజల సమస్యలపై వార్తలు రాసి వాటిని పరిష్కరించే దిశగా వార్త తీసుకెళ్తుందన్నారు.అక్షరం ఆయుధంగా నిజాలు నిర్భయంగా ప్రజల ముందుకు వార్త తీసుకొస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మలాంగ్, గోనెగండ్ల వార్త విలేకరి ఎన్.మహమ్మద్‌షఫిభాష,వలి పాల్గొన్నారు.



# ప్యాసింజర్ రైళ్ళను తుగ్గలి రైల్వే స్టేషన్ లో ఆపాలి

**తుగ్గలి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్యాసింజర్ రైళ్ళను తప్పని సరిగా తుగ్గలి రైల్వే స్టేషన్ లో ఆపాలని బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, టిడిపి పార్టీ నాయకుడు బెస్త కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం నాయకులు స్థానిక ప్రజలతో కలిసి తుగ్గలి తహసీల్దార్, రైల్వేస్టేషన్ మాస్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఇటీవల పార్లమెంట్‌లో నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి విన్నవించడం జరిగిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం నంద్యాల ఎం.పి.విన్నపం మేరకు రైల్వే అధికారులు గుంటకల్-మార్కాపురం , ధర్మవరం - నర్సాపూర్ మార్గాల మధ్య పగటిపూట కొత్త ప్యాసింజర్ రైళ్ళను ఈ మార్గం గుండా త్వరలో



నడపనున్నామని తెలిపారు.అయితే ఈ ప్యాసింజర్ రైలు తుగ్గలి రైల్వే స్టేషన్‌లో నిలువవని రైళ్ళ షెడ్యూల్డ్‌లో ఉందన్నారు. తుగ్గలి రైల్వే స్టేషన్ కు 10 కి.మీ.దగ్గర్లోనే బంగారు ఉత్పత్తి చేసే జొన్నగిరి గోల్డ్ మైన్స్ భారతదేశ చరిత్రలో ప్రసిద్ధి గాంచిన పెరవలి రంగనాథస్వామి ఆలయం ఉన్నాయన్నారు. అలాగే తాలూకా హెడ్‌క్వాటర్ పత్తికొండ ఉందని,వీటితో పాటు దాదాపు 20గ్రామాల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి ఇతర ప్రాంతాలకు వెళుతారన్నారు. అంతే గాక గుంతకల్-నంద్యాల మధ్య ఉండే రైల్వే స్టేషన్లో అత్యధికంగా ఆదాయం వచ్చే రైల్వే స్టేషన్ తుగ్గలి ఒకటని, కావున తుగ్గలి రైల్వే స్టేషన్‌లో కొత్తగా నడపనున్న ప్యాసింజర్ రైళ్ళను తప్పని సరిగా ఆపాలని వారు కోరారు. ఈ విషయంపై త్వరలోనే గుంతకల్ రైల్వే డి.ఆర్.ఎం, పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్, ను మర్యాద పూర్వకంగా కలిసి తుగ్గలి రైల్వే స్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్ళను ఆపేలా చూడాలని వినతి పత్రం అందజేస్తామనా న్రు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేస్తాం



**పత్తికొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** పత్తికొండ డివిజన్ పరిధిలో ఎరువుల దుకాణాల యజమానులు ఎమా ర్పీ రేట్లు ప్రకారం ఎరువులు విక్రయించాలని అలా కాకుండ అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్స్ షాపులను రద్దు చేయడం జరుగుతుందని ఏడిఏ ఏ.మోహాన విజయకుమార్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యూరియా తోపాటు వేరే మందులు లింక్ పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, యూరియాపై ప్రతి ఒక్క డీలరు రోజువారి అమ్మకాలు స్టాక్ నిల్వలు తోపాటు అన్‌లైన్ అమ్మకాలను తప్పని సరిగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో వెంకటరాముడు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మున్సిపల్ కార్మికుడు మారెన్న మృతి



**నందికొట్కూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పట్టణ మున్సిపల్ కార్మికుడుగా(ఆప్కాస్) విధులు నిర్వహిస్తున్న సి.ఎస్.ఐ.పాలెం కు చెందిన మారెన్న అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి పైలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాట్లాడుతు మారెన్న నిబద్దత కలిగిన కార్మీకుడని ఆయనను కోల్పోవడం భాధాకరమన్నారు. తోటి కార్మీకులు మున్సిపల్ అధికారులు సేకరించిన ఆర్థిక సహాయాన్ని చైర్మన్ చేతులమీదుగా అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొని సంతాపం తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**నందికొట్కూరు,డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామిని ఆలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్యస్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయకమిటీ నిర్వాహకులు,ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, మిడుతూరు టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి,సర్వోత్తంరెడ్డి,కడియం వెంకటేశ్వర్లు యాదవ్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధించేంత వరకు పోరాటం ఆగదు




**ఆలూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త:** ఆదోని జిల్లా చేసే వరకు పోరాటం ఆగదని ఆలూరు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్ హెచ్చరించారు. జిల్లా సాధన కోసం ఆలూరు బస్టాండులో జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన రిలే దీక్షలు 18వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు పెద్ద హోతూరు గ్రామ ప్రజలు, రైతులు మేము సైతం అంటూ రిలే దీక్షలో కూర్చున్నారు. ఆలూరు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లక్ష్మన్న, చిన్న యాదవ్, హోతూరప్ప, నాగేంద్రరాజు, చిన్న మారెప్ప, వెంకటేశ్వర్లు, శ్రీధర్, కుమార్, చిన్నరాముడు,ఉచ్చీరప్ప తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఏజేసీ నాయకులు ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి, పూల రామాంజనేయులు, చాల గోపాల్, మునిస్వామి సంఘీబావం తెలిపారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



**జూపాడుబంగ్లా,డిసెంబరు 29,ప్రభాతవార్త:** వ్యాపారంలో ప్రతి ఒక్కరు వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి వారి మన్ననలు పొందాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు.సోమవారం టిడిపి నాయకుడు రవికుమార్ ఆహ్వానం మేరకు మండల పరిధిలోని తంగడంచ సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన హిందూస్థాన్ పెట్రోలు బంక్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, 80.సొసైటి చైర్మన్ పిక్కిలి శ్రీనువాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీష్‌రెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, రవిఇకాంత్,కృష్ణయాదవ్, శెట్టిమాన, మధుయాదవ్, పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టిన వెంకటరామిరెడ్డి



**నందికొట్కూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త:** పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా సోమవారం జి.వెంకటరామిరెడ్డి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ కమీషనర్‌గా పని చేస్తున్న ఎస్.బేబి ఆర్.ఓ.విభాగానికి తిరిగి బదిలి కావడంతో ఆమె స్థానంలో నెల్లూరు జిల్లాలో వెంకటగిరి కమీషనర్‌గా పని చేస్తున్న ఆయన బదిలిపై వచ్చారు. భాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు, కమీషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## రబీ సీజనుకు సరిపడా యూరియా

**ఆలూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త:** అక్టోబర్ 2025 నుండి డిసెంబరు 2025 వరకు ఆలూరు సబ్ డివిజన్‌లో ఇప్పటి వరకు 712.575 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు రైతు సేవా కేంద్రాలలో, ప్రైవేట్ డీలర్ల దగ్గర అందుబాటులో ఉంచడం జరిగిందని ఏడిఏ చెంగలరాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ప్రస్తుతం యూరియా ఆలూరు మండలంలో 85.0 మె ట్రిక్ టన్నులు,ఆస్పరి మండలంలో 56.0 మెట్రిక్ టన్నులు, హొళగుంద మండలంలో 65 మెట్రిక్ టన్నులు, హాలహార్వి మండలంలో 49.0 మెట్రిక్ టన్నులు, చిప్పగిరి మండలంలో 9.5మెట్రిక్ టన్నులు, రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందని, సబ్ డివిజన్‌లో ఈ తేదీన యూరియా 264.5 టన్నులు రైతాంగానికి అందుబాటులో ఉందన్నారు. ఆలూరు సబ్ డివిజన్‌లో ఇప్పటి వరకు ఎటువంటి ఎరువుల కొరతలేదని, ప్రస్తుత రబీ పంట కాలంలో కూడా యూరియాకు ఎటువంటి కొరత రాదన్నారు. రైతులకు తెలియజేయడం ఏమనగా ఎరువులను కొనుగోలు చేయునపుడు బస్తాపై ముద్రించిన ఎం.ఆర్.పి.ధరలను చూచి దాని ప్రకారం డబ్బు చెల్లించి కొనుగోలు చేయాలని అలాగే తప్పని సరిగా బిల్లు పొందాలన్నారు. ఎవరైన డీలర్లు నిభందనలు ఉల్లఘించి ఎరువుల కృత్రిను కొరత సృష్టించడం, ఇతర ప్రాంతాలకు తరలించిన, అధిక ధరలకు అమ్మిన 8331057516కు సమాచారం ఇవ్వాలని, దీంతో విచారించి వారి లైసెన్సులను రద్దు చేయడం, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## న్యూయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి



**కొత్తపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** న్యూయర్ వేడుకల్లో ప్రజలు, యువత పోలీసులు సూచనలు పాటించాలని కొత్తపల్లె ఎస్ఐ జయశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన అంక్షలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివాహన దారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు. ప్రజలను భయాందోళనకు గురిచేసేలా క్రాకర్స్ అత్యధికమోతాదులో డీజే సౌండ్‌లను ఏర్పాటు చేయరాదన్నారు. మైనర్లకు బైక్‌లు ఇవ్వవద్దని వాహానాలు నడుపుతూమైనర్లు పట్టుబడితే వాహన యజమానిపై చర్యలుంటాయన్నారు. త్రిబుల్ రైడింగ్ సైలెసర్ తీసి వేసి వాహానాలు నడపరాదన్నారు. గుంపు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తు వాహానాలతో తిరగరాదన్నారు. వాటి వల్ల శాంతిభద్రతలకు భంగం కలిగించే సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలున్నాయన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సోషల్ మీడియా కోసం రెచ్చగొట్టె విడియోలు, రీల్స్ ద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టరాదన్నారు. అనుమానస్పద వ్యక్తుల మీద శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విషయాలు గమనించినచో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా లా అండ్ అర్డర్ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సహకారంతో శాంతియుత సమాజం సాధ్యమని కొత్తసంవత్సరం అందరికి ఆనందంగా ఉండాలన్నారు.

## భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన సదస్సు




**వెలుగోడు,డిసెంబరు 29,ప్రభాతవార్త:** స్తానిక వ్యవసాఆయ కార్యాలయంలో రైతులకు భూసార ఫలితాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డి..ఆర్.సి.నంద్యాల ఏడిఏలు సరళమ్మ, వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, హేసుందర్‌రెడ్డి లు పాల్గొని రైతులకు నేల ఆరోగ్య నివేదిక. మీ పొలం యొక్క పోషక స్థాయిలు, సూక్ష్మపోషకాలు, పిహెచ్ స్థాయిలు, సేంద్రీయ కార్బన్ వంటి వివరాలను రైతులకు వివరించారు. సరైన ఎరువుల సిఫార్స్, నేలలో ఉన్న లోపాలను బట్టి ఏఎరువు ఎంత మోతాదులో వాడాలి ఎప్పుడు వాడాలి అనే దానిపై ఖచ్చితమైన సలహాలు సూచనలు చేశారు. దీంతో ఎరువుల వృధా తగ్గుతుందని తెలిపారు. నేల సంరక్షణ నేల సారాన్ని కాపాడుకోవడానికి నేల క్షీణతను నివారించడానికి మరియు దీర్ఘకాలిక స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అలవర్చు కోవడానికి సహాయ పడుతుందన్నారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పక్షాన పోరాటం చేసేవారిపై పీడీ యాక్టు పెట్టడం దుర్మార్గమైన చర్య



**పాములపాడు. డిసెంబరు 29, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలరాజుపై పీడీయాక్టు పెట్టడం దురా ర్గమైన చర్య అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, కౌలురైతు జిల్లా సంఘం నాయకులు స్వామన్న, సిఐటియు జిల్లా నాయకులు మేకల రాజు విమర్శించారు. వారు మాట్లాడుతూ రైతుల పక్షాన గిట్టుబాటు ధరను ప్రభుత్వం అవలంబిచే వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న అప్పలరాజును ఉద్దేశపూర్వకంగా పీడీయాక్టు పెట్టి అరెస్టుచేయడం సరైందికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే అతనిపై వున్న కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## కుక్కను చంపారని కేసు నమోదు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన శివలింగారెడ్డి వాహనం కుక్కపై వెళ్లగా కుక్క చనిపోవడం జరిగింది. కుక్క యజమాని ఉశేన్‌బాష శివలింగారెడ్డి ఇంటివద్దకు వెళ్లి కుక్కను వాహానంతో తొక్కించి చంపారని అడిగినందుకు ఉశేన్‌బాషను కొట్టి గాయపరిచారని ఉశేన్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోటం పరమేశ్వర్‌రెడ్డి మరియు 6మందిపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 29, ప్రభాతవార్త:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు వెళ్తుండడం మంచి శుభపరిణామమని ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలో పోలీస్ లైన్ వీధిలో నూతన శ్రీసాయి భవాని ఎంబ్రాయిడింగ్ అండ్ మగ్గం వర్కుషాపును ఆయన ప్రారంభించారు. శ్రీసాయి భవాని ఎంబ్రాయిడింగ్ అండ్ మగ్గం వర్కుషాపు యజమానురాలు సాయి భవాని సుదర్శన్‌తో పాటు ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది రమణయ్య, న్యాయవాదులు మురళీధర్‌గౌడ్, తిరుపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బయ్య, లత, సుదర్శన్, లక్ష్మీ నరహరి, వెంకటప్రసాద్, రఘురాం రెడ్డి, వెంకటేశ్వర్లు, గణేష్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గుచూపాలి



**కొత్తపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, వెలుగు ప్రాజెక్టు ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్యలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లె మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలు, వెలుగు సంస్థల సమన్వయంతో సహాయ సంఘాల సభ్యులు, రైతులతో మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం అంశాన్ని అజెండాగా తీసుకోవాలన్నారు. మండల సమాఖ్యస్థాయిలో ప్రకృతి వ్యవసాయ కమిటీ మెంబర్లుగా ముగ్గురు సభ్యులను ఎంపిక చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యసాయ విభాగం అడిషనల్ డిపిఎం సలాం, ఎస్ఆర్‌పి నరేంద్రగౌడ్, మోడల్ మేకర్ సయ్యద్ బాషా, మహబూబ్ బాషా, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు సరస్వతీరాజు నాయక్, చిన్నస్వామి, ఏఈవో నాగశ్రీ, వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ నాయకుడు వెన్నపూస వినతిపత్రం

**కొలిమిగుండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గుహాలు సందర్శించడానికి సోమవారం వచ్చిన అల్ ఇండియా ఐఏఎస్ జాయింట్ సెక్రెటరీ రాజేష్‌కుమార్ సింగ్‌కు వైఎస్సార్‌సీపీ పంచాయితీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో వెన్నపూస రవీంద్రారెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా పంచాయితీరాజ్‌శాఖకు లభించే 15వ ఫైనాన్స్ నిధులపై కూటమి ప్రభుత్వం దొంగసరు క్యులర్ జారీచేసి నిధులను వాడుకోకుండా నిర్బందించాలనుకోవడం ఎంతవరకు సమంజసమని అదేవిధంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ గౌరవ వేతనాలు పెండింగ్‌లో పెట్టారని ప్రోటోకాల్ కూడ పాటించడం లేదని ప్రశ్నించిన ప్రజాప్రతినిధులపై బౌతికదాడులకు పాల్పడుతున్నారని వాటన్నింటికి కారణం స్థానిక ప్రజాప్రతినిధులు వైసీపీ కావడమే అని తెలిపారు. స్పందించిన జయింట్ సెక్రెటరీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా వివరణ కోరి అవసరమైన తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా విభాగం అధ్యక్షులు రామలక్ష్మయ్య, పంచాయితీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డి సురేష్‌రెడ్డి, సివి రంగారెడ్డి, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు లోక్‌నాథ్‌రెడ్డి, నంద్యాల జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి తదితర మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ సేవలే నా లక్ష్యం

**బండిఆత్మకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి సేవచేయడమే నాలక్ష్యమని ప్రాణం ఉన్నంత వరకు పార్టీ అభివృద్ధి కోసమే పనిచేస్తానని బండిఆత్మకూరు సీనియర్ తెలుగుదేశం నాయకులు, క్లస్టర్ ఇంచార్జీ పఠాన్ జాకీర్ ఖాన్ అన్నారు. ఈమేరకు పార్టీ అవిర్భాం నుండి తెలుగుదేశం పార్టీ తన భుజస్కాందాలపై మోస్తు పార్టీ అభ్యున్నతి కోసం పనిచేసిన నాకు తెలుగుదేశం పార్టీ నుండి ఉత్తమ కార్యకర్తగా ప్రశంస పత్రం అవార్డు రావడం చాల ఆనందంగా ఉందని జాకీర్ ఖాన్ అన్నారు. పార్టీ నుంచి వచ్చిన ప్రశంస పత్రాలను అవార్డులను బండిఆత్మకూరు టీడీపీ కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి కార్యకర్తలకు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. తెలుగుగంగ వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ అవిస్కరణ

**ఆళ్లగడ్డ, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు అవిష్కరించారు. ఈకార్యక్రమంలో డిడిఎం లావణ్య, మార్కెట్‌కమిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొని అసోసియేషన్ సభ్యులందరికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

– తహసీల్దార్ లక్ష్మీ నారాయణ



**హాలహర్వి, డిసెంబరు 29, ప్రభాతవార్త;** గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం చేసేందుకు రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రీ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే వ్లల రైతులు భూమి హద్దులు గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు వేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ నాగేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, మండల సర్వేయర్ మంజులభార్గవి, వీఆర్వోలు బ్రహ్మానందం, సతీష్, వీరేష్, రైతులు పాల్గొన్నారు

## దళితులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలి



**పాములపాడు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** దళితులు సాగుచేసుకుంటున్న భూములకు రెవిన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని జిల్లా ఎసీ స్, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబరు లింగాల నాగరాజు ఎంపీడివో కార్యాలయం నందు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలం మిట్టకందాల గ్రామం సర్వేనం.504లో ప్రభుత్వ భూమి 104 ఎకరాలు ఉందని ఆభూమిని దళితులు దాదాపు 50 సంవత్సరాల నుండి సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని అయితే ఇంతవరకు అధికారులు పట్టాలు మంజూరుచేయలేదనా న్రు. దళిత రైతులకు పట్టాలు మంజూరుచేసే ప్రభుత్వం నుండి వచ్చే రైతుభరోసా తదితర వాటికి లబ్దిపొందేందుకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## మీసేవా జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కృష్ణుడు



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా మీసేవా కమిటీ నూతన అధ్యక్షుడిగా కృష్ణుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మీసేవా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాము పేర్కొన్నారు. నూతన రాష్ట్ర మీసేవా కమిటీ అదేశాల మేరకు పట్టణంలో జనరల్ సెక్రెటరీ సురేష్, ట్రెజరర్ రమణారావు, యాసిన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీసేవా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణుడు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, సెక్రెటరీలుగా ఇంతియాజ్, సుబ్రమణ్యం, జాయింట్ సెక్రెటరీలుగా మనోహర్, షఫీ, ట్రెజరర్‌గా చంద్రశేఖర్, ఈసీ మెంబర్లుగా బద్రినాథ్, జగన్నాథరెడ్డి, సుధాకర్, మహమ్మద్ రఫీ, నాగన్నలను ఎన్నుకోగా స్టేట్ కమిటీ సభ్యులుగా శంకర్‌గౌడ్‌ను ఎన్నుకునా న్రు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా మీసేవా మిత్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతం రూ.26 వేలు ఇవ్వాలి

**పాములపాడు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని సిఐటియు మండల అధ్యక్షురాలు బి శివలక్ష్మీ కార ్యదర్శి మేకల రాజు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం నందు జాతీయ మహాసభల సందర ్బంగా సిఐటియు జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లెబర్ కోడ్‌లను రద్దుచేయాలని ఆశాలకు, అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేయడంపై సిఐటియు మహాసభల్లో భవిష్యత్తు కార్యచరణ తీసుకోవడం జరుగుతుందని వివిధ రంగాల్లోని కార్మికులు ఈమహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు స్వామన్న, వెంకటేశ్వర్‌రావు, అంగన్‌వాడీ టీచర్లు, వెంకటలక్ష్మమ్మ, స్వర్ణ కుమారి, తులశమ్మలు పాల్గొన్నారు.

## కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ఫలితం శూన్యం

– రైతు శ్రీనివాసరెడ్డి – అధికారుల తప్పిదం రైతులపాలిట శాపం



**బండిఆత్మకూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త:** తప్పులు చేసేది అధికారులు శిక్ష అనుభవించేది రైతులు ఈతంతు బండిఆత్మకూరు మండలంలో అనవాయితీగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో సర్వే అధికారులు, రెవిన్యూ అధికారులు చేసిన తప్పిదాలకు దాదాపు రెండు సంవత్సరాల నుండి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి బండిఆత్మకూరు మండల రెవిన్యూ సర్వే అధికారులు చుట్టు రైతులు ప్రదక్షణలు చేస్తున్నారు. కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టు తిరిగినా ఫలితం శూన్యమని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మారుతున్నారే తప్ప రైతుల తలరాతలు మారడం లేదని రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఈమేరకు బండిఆత్మకూరు మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి అనే రైతు పార్నపల్లె పొలిమేరలో సర్వేనం.359, 360, 361లలో దాదాపు 4 ఎకరాల 73 సెంట్ల పట్టాభూమి ఉంది. అయితే గత ప్రభుత్వ హయాంలోజరిగే రీసర్వేలో అధికారులు 3 ఎకరాల 62 సెంట్లు మాత్రమే నమోదుచేశారు. ఇంకా ఎకరా 11 సెంట్లు వదిలేశారు. అధి కారులు చేసిన తప్పిదాన్ని సరిదిద్దుకోవడానికి బండిఆత్మకూరు అధికారుల చుట్టు రెండు సంవత్సరాలుగా తిరుగుతున్నానని పరిష్కారం కాకపోవడంతో సోమవారం నంద్యాలలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో పిర్యాదు చేయడం జరిగిందని రైతు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారుల చొరవతో రైతు సమస్య పరిష్కారం అవుతుందో లేదో వేచిచూడాల్సిందే.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన సిఐ



**రుద్రవరం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ముక్కోటీ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం రుద్రవరం, అప్పనపల్లె ప్రధాన రహదారి సమీపంలో వెలసిన శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి దేవస్థానం మరియు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ ్వరస్వామి దేవాలయాల్లో జరుగుతున్న ముక్కోటీ ఏకాదశి ఏర్పాట్లను సిఐ దస్తగిరిబాబు పరిశీలించారు. ఆలయాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసి క్యాలైన్లను ఆయన నిశితంగా పరిశీలించి భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వసతుల కల ్పనలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈయన వెంట ఎస్ఐ జయప ్ప, ఏఎస్ఐ బాలన్న, కానిస్టేబుల్ వీరాంజనేయులు ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## హోరాహోరి బండలాగుడు పోటీల విజేతలు



**బేతంచెర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం నందు ముక్కోటీ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని 6 పండ్ల వృషభరాజములకు సోమవారం నిర్వహించిన బండలాడుగుపోటీల్లో బనగానపల్లె మండలం ఎస్ కోత్తూరు బిఎస్ఎస్ రెడ్డి వృషభరాజములు ప్రధమస్థానంలో నిలిచి రూ.50 వేల నగదును గెలుచుకున్నాయి. 14 జతల వృషభరాజములు ఈపోటీల్లో విజయం కోసం హోరాహోరిగా తలపడ్డాయి. ఇందులో బిఎస్ఎస్‌రెడ్డి వృషభరాజములు మొదటిస్థానంలో సత్యసాయి జిల్లా పులెటిపల్లె బచ్చాల భాస్కర్‌రెడ్డి వృషభరాజములు రెండవస్థానంలో బిఎస్ఎస్‌రెడ్డి వృషభరాజములు మూడవస్థానంలో కడప జిల్లా చలిపిరాళ్ళ అంజిరెడ్డి లోహితంరెడ్డి వృషభాలు నాల్గవస్థానంలో కడప జిల్లా దాసరపల్లె గోపాల్ మరియు అశోక్ వృషభరాజములు ఐదవస్థానంలో ప్రకాశం జిల్లా అక్కళ్‌రెడ్డి లక్ష్మీదేవి వృషభరాజములు 6వ స్థానం, బేతంచెర్ల మేకల భనుజా వృషభాలు ఏడవస్థానంలో పత్తికొండ గేరే వృషభాలు 8వస్థానంలో నిలిచి వరుసగా 50, 40, 30, 20, 15, 10 వేల రూపాయల నగదులను గెలుచుకున్నాయి. నిర్వాహకులు వృషభరాజముల యజమానులక నగదును అందజేశారు. ఈపోటీలకు వ్యాఖ్యాతగా నారాయణస్వామి వ్యవహారించారు.

## శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి కళ్యాణానికి ముస్తాబైన దేవస్థానం



**బేతంచెర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో 30న జరగనున్న లోక కళ్యాణార్థం నిర్వహించే స్వామివారి కళ్యాణ మహోత్సవానికి దేవస్థానంతో పాటు ప్రత్యేక కళ్యాణ మండపం ముస్తాబైంది. ఇందులో భాగంగా సోమవారం ప్రత్యేక అలంకరణలతో మండపాన్ని తీర్చిదిద్దడం జరిగింది. అలాగే స్వామివారి ఉత్తర దర్శనార్థం వచ్చే భక్తులకు దేదివ్యమానంగా స్వామివారు దర్శనం ఇచ్చేలా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలంకరణలతో ఉత్తర ద్వారాన్ని తీర్చిదిద్దడం జరిగింది. ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు ప్రతి చిన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని అదేశిస్తు నిరంతరం పర్యవేక్షణ చేశారు. ఆలయ పరిసరాలు అధ్యాత్మిక చింతనకు వేదికగా మారాయి.

## నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వ ఉపసంహరించుకోవాలి



**గోనెగండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త :** ప్రభుత్వం కార్మకులకు వ్యతిరేఖంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని మండల సీఐటీయూ అధ్యక్షుడు నబిరసూల్ డిమాండ్ చేశారు.సోమవారం సీఐటీయూ జీపు జాత గోనెగండ్లలో పర్యటించింది.ఈ స ందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వతేది వరకు విశాఖపట్టణం నందు సీఐటీయూ 18వ అఖిల భారత మహసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రజలలో కార్మికులలో ఉత్తేజం నింపేందుకు జీపూజాత నిర్వహిస్తున్నాట్లు వారు తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ అపాలని,స్కీమ్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,హామాలీ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు.ఈడిమాండ్‌ల సాధన కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

# ఇరుముడిలతో బయలుదేరిన వెంకటేశ్వరస్వామి భక్తులు



**రుద్రవరం, డిసెంబరు 29, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోవిందనామస్మరణతో వెంకటేశ్వరస్వామి మాలాధారణ ఉత్సవాలు అధ్యాత్మిక శోభను సంతరించుకున్నారు. సోమవారం మండలంలోని కొండమాయపల్లె గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో 15 మంది వెంకటేశ్వరస్వామి మాలాధార భక్తులు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం అక్కడి నుండి కోలాట ప్రదర్శనల మధ్య కాలినడకతో గోవిందనామస్మరణ చేస్తు రుద్రవరం మీదుగా వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల పట్టణానికి చెందిన వైద్యాధికారి హరినాథ్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మరియు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు ఆలయ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 21 రోజులు దీక్షపూర్తిచేసుకున్న భక్తులు నేడు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి ఇరుముడులు సమర్పించి మాలావిరమణ చేయనున్నారన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వారణాసి గోపీశర్మ, శివయ్య, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈడిగ రాజశేఖర్ సేవలను గుర్తించిన ప్రభుత్వం



**దేవనకొండ, డిసెంబరు 29, ప్రభాతవార్త;** మండలంలోని పల్లెదొడ్డి గ్రామానికి చెందిన ఈడిగ రాజశేఖర్‌ను దేవనకొండ సొసైటీ చైర్మన్‌గా నియమిస్తూ కూటమి ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈడిగ రాజశేఖర్ సేవలను గుర్తించి, ఆయనను సొసైటీ చైర్మన్‌గా నియమించడం పట్ల మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈడిగ రాజశేఖర్ టీడీపీ పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఆయన తండ్రి కిష్టన్నగౌడ్, ఆ తర్వాత ఈడిగ రాజశేఖర్ టీడీపీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందించారు. వెంకటప్పనాయుడి కుటుంబానికి సన్నిహితుడిగా, కేఈ కుటుంబానికి కూడా సన్నిహితుడిగా ఉన్నారు. ఆయన సేవలను గుర్తించి సొసైటీ చైర్మన్‌గా నియమించడం పట్ల ఈడిగ రాజశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## జిల్లా స్థాయి పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం



**ఆదోనిటౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త;** జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఆదోని నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కర్నూలులో వైబి నారాయణ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ఏజీఎం రమేష్‌కుమార్, అలాగే క్లస్టర్ ప్రిన్సిపాల్స్, హైస్కూల్ జోనల్ కో ఆర్డినేటర్ శ్రీహరిరెడ్డి, ఈ చాంప్స్ జోనల్ కో ఆర్డినేటర్స్ ప్రియాంక, సాహిదా, ఈ కిడ్స్ జెడ్‌సీ జైబా, స్పోర్ట్స్ ఆర్‌అండ్‌డి హెడ్ పవన్, వివిధ శాఖల హెచ్‌ఎంలు పాల్గొన్నారు. ముందుగా ఏజీఎం రమేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడం కాదని, బాలల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ఆడడం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం, ఏకాగ్రత, పోరాట పటిమ, క్రమశిక్షణ, కొత్తగా ఆలోచించడం వంటి లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. మన ప్రాచీన విద్యా విధానంలో వ్యాయామ, యుద్ధ విద్యలకు ప్రముఖ స్థానం ఉండేదన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. నారాయణ పాఠశాల హెచ్‌ఎం శ్రీలక్ష్మిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**హాలహర్వి, డిసెంబరు 29, ప్రభాతవార్త;** మండలంలోని మెదేహాల్ గ్రామంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సోమవారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి ప్రైవేట్ బస్సు వస్తుండగా, అదే సమయంలో రాయచూరు నుంచి కారు వస్తుంది, రెండు వాహనాలు అతివేగంతో రావడంతో అదుపు తప్పి బస్సు, కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టుకున్నాయి. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నాగరాజు, విఠల్ ఇద్దరూ గాయపడ్డారు. విషయం తెలుసుకున్న హాలహర్వి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన నాగరాజును, విఠల్‌ను చికిత్స నిమిత్తం బళ్లారి ఆసుపత్రికి తరలించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ఆదోని క్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. క్రైస్తవ పాస్టర్లకు కూటమి ప్రభుత్వం గౌరవ వేతనం అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని పాల్గొన్న నేతలు పేర్కొన్నారు.టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ : మన ఆదోని నియోజవర్గం కి పది నెలలు సంబంధించిన డబ్బులు 120 మంది పాస్టర్ల కాను 30 మందికి 18 లక్షల రూపాయలు పాస్టర్ అకౌంట్లో పడింది, మిగతా పాస్టర్లు కూడా కొన్ని సమస్యల వల్ల వాళ్లకి అకౌంట్లో పడలేదు వాళ్లు కూడా ఉన్న సమస్య క్లియర్ చేసుకుంటే వాళ్లు కూడా డబ్బులు పడతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, క్రైస్తవ పాస్టర్లు, టీడీపీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దేవర ఉత్సవాలకు కంబదహాల్ గ్రామం ముస్తాబు..!



**పెద్దకడబూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలో కంబదహాల్ గ్రామము దేవర ఉత్సవాలకు ముస్తాబయింది ఐదేళ్లకు ఒకసారి జరుపుకునే గ్రామ దేవర ఉత్సవాలకు గ్రామ పెద్దలు పురుషోత్తం రెడ్డి, భీమ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ దస్తగిరి, మునెప్ప, నరసింహారెడ్డి, మల్దకల్ గోవర్ధన్ రెడ్డి , మురళి కృష్ణ,మధు తదితరుల పెద్దల ఆధ్వర్యంలో దేవర ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజలకు ఏఇబ్బంది లేకుండా గ్రామదేవతలను దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు నేడు రేపు బుధ గురువారాల్లో గ్రామ దేవర ఉత్సవాల్లో గ్రామస్తులంతా ఐక్యంగా జరుపుకోవడం జరుగుతుందని గ్రామ పెద్దలు సోమవారం విలేకరులకు తెలిపారు గ్రామ దేవతలైన మారెమ్మ అవ్వ, దేవమ్మ అవ్వ ఆలయాలను రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు గ్రామ దేవతల ఆశీస్సులు తమ గ్రామం పై చల్లగా ఉండాలని మరోసారి గ్రామ దేవర ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని మంగళవారం అర్ధరాత్రి నుండే ఉత్సవాలు ప్రారంభమవుతాయి అన్నారు బుధవారం తెల్లవారుజామున గ్రామ దేవతలకు పోతు లను అప్పగించి అదే రోజు ప్రతిఇంటి నుండి కుంభాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు గ్రామంలో దేవర సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహాసభలను జయప్రదం చేయండి



**ఆదోనిలీగల్, డిసెంబరు 29, ప్రభాతవార్త;** విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు ఉద్యోగ కార్మికుల అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్, కోశాధికారి ఎం.గోపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, పట్టణ కార్యదర్శి తిప్పన్నసాయి పిలుపునిచ్చారు. సోమవారం ఆదోని పట్టణంలోని సట్టా బజార్‌లో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చైతన్య ప్రచార భేరీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత కార్మికవర్గం ఎన్నడూ లేనివిధంగా తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని, కార్మికుల కష్టాలు కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడానికి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల చట్టాలను నియంత ధోరణితో రద్దు చేయడం అన్యాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఫుడ్ గ్రైన్స్ హమాలీలు దస్తగిరి, నీలకంఠ, ఈరప్ప, ఎల్లప్ప, ఆటో హనుమంతు, గోపాల్, ఆర్టీసీ అజీమ్‌ఖాన్ పాల్గొన్నారు.

# మార్లమడికి సర్పంచ్ మృతి

**హొళగుంద, డిసెంబరు 29, ప్రభాతవార్త;**



మండలంలోని మార్లమడికి గ్రామ సర్పంచ్ వెంకప్ప(84) సోమవారం మృతిచెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... సర్పంచ్ వెంకప్ప అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. చనిపోయిన సర్పంచ్ వెంకప్పకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నరు. సర్పంచ్ మృతి పట్ల డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రాజుకుమార్ సంతాపం తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం..



**అవుకు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకమని ఏపీఎం నాగరాజు అన్నారు. సోమవారం అవుకులోని మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఈ సాగుకు ఖర్చులు తగ్గడమే కాకుండా, ఆరోగ్యకరమైన దిగుబడి వస్తుందని, నేల కూడా సారవంతం అవుతుందని అన్నారు. సంఘాలలోని ప్రతి మహిళ సభ్యురాలు వారి ఇంటి వద్ద పెరటి తోటలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం జరుగుతున్న గ్రామాల్లో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తామని, ఇందులో భాగంగా ఎంపికైన గ్రామాల్లో మూడు రోజులపాటు గ్రామసభలు, ర్యాలీలు, సంఘాల వారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రణాళికలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కలి మున్నీసా, ఎన్ ఎఫ్ ఏ శ్రీరామకృష్ణ, వ్యవసాయ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలకు సర్వం సన్నద్ధం

**: ఆర్ అండ్ బి శాఖ మాత్యులు బీసి జనార్దన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**: తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం ఏర్పాట్లను పరిశీలించిన బనగానపల్లె సీఐ**



**బనగానపల్లె, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** పట్టణంలోని కొండపేట శ్రీ కొట్నాల వెంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం జరగనున్న శ్రీ వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖామాత్యులు బీసీ జనార్ధనరెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిల పర్యవేక్షణలో సోమవారం రాత్రికి ఏర్పాట్లు సన్నద్ధమయ్యాయి. నూతన ఆలయం నిర్మాణం చురుకుగా జరుగుతున్న నేపథ్యంలో స్వామివారు కొలువైన బాలలయంలో ప్రాంగణంలో భారీ వేదికను ఏర్పాటుచేసి, భక్తులు ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆలయం వద్ద భక్తుల రాకపోకలకు సంబంధించిన క్యూలైన్లను ఏర్పాట్లను బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మల్లికార్జున శాస్త్రి మాట్లాడుతూ మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు



స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఐదు గంటలకు భక్తులకు స్వామివారి దర్శనాలకు అనుమతిస్తామని అన్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చుతో ప్రసాదాలను అందజేయనున్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు



**డోన్ రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యందు సోమవారం పట్టణ సీఐ ఇంతియాజ్ భాష విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డోన్ డిఎస్పి ఆదేశాల మేరకు మహిళా రక్షణ, బాల్య వివాహాలు, రోడ్డు యాక్సిడెంట్స్, యువత మత్తు పదార్థాల వలన జరిగే నష్టాల గురించి డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎల్‌ఈడి స్క్రీన్ లో వీడియోస్ చూపిస్తూ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాష గారు విద్యార్థిని విద్యార్థుల కు వీటివల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అంతేకాక అమ్మాయిలకు రాకపోకల యందు ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి కానీ. శక్తి టీం దృష్టికి గాని, కాలేజీ యజమాన దృష్టికి కానీ తీసుకొని రావాలని అలా కాకుండా తమలో తామే బాధపడుతూ ఉండడం మంచిది కాదని, ఎవరికో ఒకరికి చెబితే వచ్చిన సమస్య మరొక సారి రాకుండా పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపడతామని అందువలన రాకపోకల యందు అమ్మాయిలకు కలిగే అసౌకర్యాలని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతామని సీఐ తెలిపారు. అమ్మాయిలకు సమస్య సృష్టించేవారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి ఉండదని అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అమ్మాయిలు అత్యవసరమైతే 100 ,112 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. సి శక్తి టీం ఉమెన్ కానిస్టేబుల్ లక్ష్మి మరియు కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు...

## ఘనంగా శ్రీ మహాత్మ యోగి నరసింహస్వామి ఆరాధనోత్సవాలు



**పత్తికొండ రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూర్ గ్రామ సమీపంలో గల శ్రీ నరసమ్మ తోట యందు వెలసిన శ్రీ మహాత్మా యోగి నరసింహస్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా భక్తులు నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రథోత్సవ కార్యక్రమం జరిగింది. పత్తికొండ మండల పరిధిలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

**: మంత్రాలయం, ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం టౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వాళ్లు తమ ఆధార్ కార్డు తీసుకుని మీ సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సచివాలయం లో వివరాలు నమోదు చేసుకొని చేసుకుని అనంతరం రశీదు లేదా నమోదు సీరియల్ ను నెంబర్ ను తీసుకోవాలని వారు అన్నారు. అలాగే సోలార్ ప్యానల్ ను సద్వినియోగం,చేసుకోవాలని అంతేకాకుండా విద్యుత్ శాఖ ద్వారా లభించే సోలార్ ప్యానల్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, 1 రే ప్యానల్ కు 60 వేల రూపాయలు ఖర్చు అవుతుంది ఇందులో 30 వేలు రూపాయలు సబ్సిడీ పోగా 30 వేల రూపాయలు చెల్లించాలి అదే విధంగా 2 రేజుకి రూ 1.20 లక్షలు కాగా 60 వేలు రూపాయలు సబ్సిడీ, 3 రేజు రూ రూ. 1.80 లక్షలూ ఖర్చు కాగా 78 వేలు చెల్లించి పొందాలని అవసరమైన వారికి అన్ని రకాల బ్యాంక్ ల్లో రుణ సౌకర్యం కల్పిస్తుందని నియోజకవర్గ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మండల వైఎస్ఆర్సిపి నాయకులు జి భీమ్ రెడ్డి, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడమే లక్ష్యం

**: ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కోటేశ్వరి**



**ఆత్మకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** పట్టణంలోని అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ కోటేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం సుపోషణ ,బాల్యవివాహముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాల వలన నష్టాలు, మహిళ లో రక్తహీనత రాకుండా తీసుకోవాలసిన ఆహారం, పిల్లల పోషణ గురించి తల్లులకు తెలియ జేశారు.అంగన్వాడి కేంద్రాలలో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించారు, అద్దం, దువ్వెన, సోప్, టవల్ ప్రతి సెంటర్ లో ఉంచాలి అని అన్నారు. ఐ సి డి డిఎస్ సూపర్వైజర్ కోమల , గర్భవతులు, బాలింతలు, తల్లులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



**హొళగుంద, డిసెంబరు 29, ప్రభాతవార్త;** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తహసీల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హొళగుంద గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతుల సమస్యలపై రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల రైతుల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యల తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులను భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెంకట్రామిరెడ్డి సేవలు మరువలేనివి



**ఆత్మకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలో బిజెపి పార్టీలో అధ్యక్షుడిగా వెంకట్రామిరెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఆయన అకాల మరణము భారతీయ జనతా పార్టీకి దిగ్భ్రాంతికి గురి చేసింది సోమవారం పట్టణంలోని స్వరాజ్ నగర్ కాలనీలో వెంకటరామిరెడ్డి నివాసంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పూలమాలలతో మృతి దేహానికి నివాళులర్పించారు పార్టీలో వారి లేని లోటు తీర్చలేనిది ఈ పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని రాష్ట్ర పార్టీ నాయకత్వం వెల్లడించింది, రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవ్ రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు,, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించవలసింది గా భగవంతుని ప్రార్థిస్తున్నారు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనార్టీ మోర్చా మహిళా నాయకురాలు మోమిన్ షబానా అతని అంతక్రియలో పాల్గొని పార్థివ దేహానికి బిజెపి జండా కప్పి అతనికి నివాళులర్పించారు,ఇందులో ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు రవీంద్రారెడ్డి బండి ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మహానంది మండల అధ్యక్షుడు కిరణ్ గౌడ్,, వెలుగోడు మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఏబీవీపీ నాగేశ్వరరావు,ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్యాలపద్మావతి, బిజెపి సీనియర్ నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## IIవ రాష్ట్ర స్థాయి రగ్బీ సబ్ జూనియర్ పోటీలను ప్రారంభించిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ



**కర్నూలు సీటీ, డిశంబరు 29, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఆదర్శ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈపోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని 15 జిల్లాల క్రీడాకారుల పాల్గొన్నారు. ఈపోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ జట్టు కు ఎంపిక చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో సైతం పాల్గొనాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని అందుకు భారత మహిళా క్రికెట్ జట్టు నిదర్శనం అన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే చదువుల్లో రాణించడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సైతం క్రీడా కోటలో వస్తుందని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ కి దూరంగా ఉండి మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. క్రీడా ప్రతినిధులు రామాంజనేయులు, సురేంద్ర పాల్గొన్నారు.

## సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళం



**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో సాయుధ దళాల సంక్షేమ నిధికి సేకరించిన రూ.2లక్షల చెక్కును మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు,ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల పరిధిలోని మహిళా సంఘాలు తమ సామాజిక బాధ్యతగా విరాళం అందించడం అభినందనీయమన్నారు. సైనిక కుటుంబాలకు సహాయం చేయాలనే సంకల్పంతో మహిళా సంఘాలు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాన్ని బట్టి ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందించి దేశసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. శ్రీనివాసులు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు టి. పద్మతో పాటు ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మినీ స్టేడియం కోరిన శివాని



**మద్దికెర, డిసెంబరు 29, ప్రభాతవార్త;** మద్దికెర మండలకేంద్రానికి మినీ స్టేడియం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిరిని సోమవారం శివానీ కోరింది. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ప్రధానమంత్రి జాతీయ బాల పురస్కారం అందుకున్న శివానిని జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. మండలంలో ప్లే గ్రౌండ్ స్థలాలు, మినీ స్టేడియం లేక చాలామంది విద్యార్థినీలు క్రీడల్లో రాణించలేక పోతున్నారని తెలిపారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతమైన మా మండలం అన్ని రంగాల్లో వెనుకబాటుకు నిదర్శనంగా నిలిచిందని, మండలంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయాలని శివాని కలెక్టర్‌ను కోరింది.

## అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పల్లెదొడ్డి విద్యార్థి ప్రతిభ



**దేవనకొండ, డిసెంబరు 29, ప్రభాతవార్త;** అబాకస్, వేదిక్ మ్యాథ్ స్ కు సంబంధించి ఎమ్మిగనూరులోని నలంద జూనియర్ కాలేజీలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు జోనల్ లెవల్ కాంపిటీషన్ ఏర్పాటు చేశారు. ఇందులో దేవనకొండ మండలంలోని శ్రీ జ్ఞాన సుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న పల్లెదొడ్డి గ్రామ విద్యార్థిని వి.కళ్యాణి సీనియర్ లెవెల్‌లో మొదటి బహుమతి సాధించి, స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌కు ఎంపికయ్యింది. ఈ కార్యక్రమంలో నలంద కాలేజీ ఫౌండర్ మహానందయ్య, పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్, హెచ్‌ఎం జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థిని వి.కళ్యాణిని అభినందించారు.

## మెయిన్ రోడ్డులోని పెంట దిబ్బలను తొలగించుకోండి



**కౌతాళం, డిసెంబరు 29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని ప్రధాన రహదారిపై వేసిన పెంట దిబ్బలను మూడు రోజుల్లోపు వాటికి సంబంధించిన వారు తరలించుకోవాలని సర్పంచ్ పాల్‌దినకర్ అన్నారు. ఎంపీడీఓ గోపాల్, డిప్యూటీ ఎంపీడీఓ ఆదేశాల మేరకు. సోమవారం సర్పంచ్ పాల్‌దినకర్ మాట్లాడుతూ పెంట దిబ్బలు రోడ్డుపై వేయడంతో రవాణాకు ఇబ్బందిగా మారిందన్నారు. మూడు రోజుల్లోపు తరలించుకోవాలన్నారు. లేనిపక్షంలో వాటిని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు తరలించడం జరుగుతుందన్నారు.

## ఆలూరు ఎమ్మెల్యేను పరామర్శించిన వైఎస్సార్సీపీయువ నాయకులు



**హొళగుంద, డిసెంబరు 29, ప్రభాతవార్త;** కాలు సంబంధిత ఆపరేషన్ చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని సోమవారం వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు కొండా అమరేష్, వైకాపా యువ నాయకులు ముద్దటమాగి మల్లికార్జున తదితరులు కలిసి పరామర్శించారు. ఈ మేరకు ఆరోగ్య సమసయలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఆలోచించే ఎమ్మెల్యే గత కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకున్న తర్వాత మళ్లీ ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారని వారు తెలిపారు.

## పద్మగిరి ఈవెంట్స్ అధినేత ఉదయ్‌కు జాతీయస్థాయి గుర్తింపు

**ఆదోనిలీగల్, డిసెంబరు 29,ప్రభాతవార్త;**






ఆదోని పట్టణానికి చెందిన యువ ప్రతిభావంతుడు పద్మగిరి ఈవెంట్స్ అధినేత ఉదయ్‌కిరణ్‌కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈవెంట్ మనేజ్‌మెంట్ రంగంలో చూపుతున్న అద్భుత ప్రతిభ, నిబద్ధత, ప్రొఫెషనల్ సర్వీస్ మరియు అనేక ఈవెంట్స్‌లో సాధించిన విజయాలకుగానూ జాతీయ స్థాయి గుర్తింపు వచ్చినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియా బిజినెస్ ఐకానిక్ అవార్డును ఉదయ్‌కిరణ్ ఈనెల 27వ తేదీన బెంగళూరులో జరిగిన గ్రాండ్ అవార్డ్స్ సెరిమనీలో అందుకున్నారు. ఈ అవార్డు కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ప్రముఖ వ్యాపారవేత్తలు, ఈవెంటట్‌మేనేజర్‌లు, క్రియేటివ్ ఎంట్రప్రెన్యూర్లు పోటీ పడ్డ సందర్భంలో ఉదయ్‌కిరణ్ తన ప్రత్యేక పనితనం, ప్రమాణాలకు కట్టుబాటు, కస్టమర్స్‌కు అందించే నమ్మకం, అత్యుత్తమ సేవల కారణంగా ఎంపిక కావడం విశేషం. అనేక వివాహాలు, ఫంక్షన్లు, కార్పొరేట్ ఈవెంట్స్‌ను అత్యుత్తమ ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించడం కస్టమర్‌కు ఇచ్చిన మాటను నిలబెట్టే ప్రొఫెషనల్ ఆటిట్యూడ్ పద్మాగిరి ఈవెంట్స్‌ను ఆదోని, పరిసర ప్రాంతాల్లో విశ్వసనీయ ఈవెంట్ బ్రాండ్‌గా నిర్మించడం, యువతకు ప్రేరణగా నిలిచే నాయకత్వ లక్షణాలు, కష్టపడి ఎదిగిన ప్రయాణంతో ఈ అవార్డు లభించిందని ఉదయ్‌కిరణ్ తెలిపారు. తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

# ప్రజా సమస్యలకు ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధిః**



ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గంచూపాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన రెవిన్యూ అర్జీదారుల మినహా 151 మంది ధరఖాస్తుదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలు సీ ్వకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించిన ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన, ఖచ్చితమైన పరిష్కారమార్గాలు చూపాలని అధికారులకు సూచించారు. ఆర్జీదారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత చొరవతో ప్రతి ధరకాస్తును నాణ్యతతో పాటు వేగవంతంగా పరిష్కరించాలని అదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలను పర్యవేక్షించనున్న దృష్ట్యా అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని అర్జీలు ఆళ్లగడ్డ మండలం మెట్టుపల్లె గ్రామానికి చెందిన కె లక్ష్మీ నరసయ్య(62) తనకు వృద్దాప్య పెన్షన్ మంజూరు కాలేదని పెర్కొంటు అర్హతను పరిగణలోకి తీసుకొని పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

# చట్టపరిధిలో.. తక్షణమే పరిష్కారం : జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధిః**



చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే న్యాయం జరిగేలా చుస్తామని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందగా విచారణ చేసి ఫిర్యాదులకు చట్టపరిధిలో న్యాయం చేస్తామన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుల పట్ల నిర్వక్ష్యంగా వ్యవహారించరాదని సంబంధిత అధికారులను అదేశించారు. ప్రజాపరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుల్లో కొని ్న నేను జనవరి 2025 నుండి అకో ్టబరు వరకు నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పనిచేశాను. నాకు ఇంతవరకు జీతం ఇవ్వకపోగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అనుచితంగా అమర్యాదగా ప్రవర్తిస్తు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మల్లిఖార్జునయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నాకు సంబంధించిన స్థలంలో గడ్డివాము, బర్రెల కొట్టం వేసి శ్రీనివాసులు, నరసింహుడు, వెంకటేశ్వర్లు అను వారు అక్రమించుకోవడం జరిగిందని తీసివేయమని చెప్పాగా తీస్తామని తీయడం లేదు నాపై దయవుంచి నాకు న్యాయం చేయండని బండిఆత్మకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## యాగంటి ఉమామహేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**బనగానపల్లె డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానము, లో సోమవారం 80 రోజులకు సంబందించిన స్వామి వారి హుండీ లెక్కింపు జరిగింది. లెక్కింపు లో నగదు రూపేణ రూ.29,58,535 సమాకూరగ బంగారం:35గ్రాములు మరియు వెండి:160గ్రాములు భక్తులు స్వామి వారికీ సమర్పించుకున్నట్లు కార్యనిర్వహణాధికారి డి.పాండురంగారెడ్డి తెలిపారు.ఈ కార్యక్ర మము వెలుగోడు సమూహ దేవస్థానాల ఈఓ జనార్ధన్ సమక్షములో మరియు ఆలయ ఛైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి,ఎం.భరతుడు,పి.శ్రీరాములు, రామశేఖర్ అర్చకులు, ఆలయ సిబ్బంది, శ్రీ రామ సేవా సమితి సేవకులు, పోలీసు అధికారులు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది సమక్షంలో జరిగినట్లు ఈవో తెలిపారు.

## శ్రీ రాఘవేంద్రుల మఠం హుండీ లెక్కింపు



**మంత్రాలయం టౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :**

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై విచ్చేసిన భక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమర్పించిన ఉండి ఆదాయము డిసెంబర్ నెల 20 రోజుల ఆదాయము ఆదివారం పూర్తి గావించారు. మూడు కోట్ల 62 లక్షల 69 వేల 247 రూపాయలు నగదు రూపంలో విచ్చేసినట్లు శ్రీమఠం అధికారులు తెలిపారు. అలాగే నాణ్యాల రూపంలో10,97,340 నగదు వచ్చినట్లు మొత్తం మీద,3,72,66,587 రూపాయలు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాస స్వామి, వెంకట్ జోషి తెలిపారు. అంతేకాకుండా బంగారం 87 గ్రామాలు, వెండి910 గ్రామాలు వచ్చినట్లు వారు తెలిపారు. భక్తుల రాకతో ఉండి అధికం పెరుగుతూనే వస్తుందని వారు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షురాలు



**ఆదోని డిసెంబర్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కర్నూలు జిల్లా టిడిపి ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ సోమవారం కలిసి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి కర్నూలు జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ నిమ్మల రామానాయుడుని ఆంధ్రప్రదేశ్ రోడ్ల భవన శాఖ మినిస్టర్ బీసీ జనార్ధన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిష్ఠానం నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ బలోపేతానికి సాయి శక్తులకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## బీసీ సంక్షేమంపై.. మంత్రి సవితను కలిసిన గుడిసె కృష్ణమ్మ



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె క్రిష్ణమ్మ ఈ రోజు విజయవాడలో వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీమతి యస్. సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

## బైకు ఎందుకు తగిలించారని అన్నందుకు.. హత్య..!

**నంద్యాల డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణం హరిజనవాడకు చెందిన తలారి వినోద్ అనే వ్యక్తికి వెంకటాచలం కాలనీకి చెందిన కిరణ్ అతని స్నేహితులు మోటార్ బైక్ మోటారు బైకు తగిలించారు బైకు ఎందుకు తగిలించారని అడిగినందుకు కిరణ్ అతని స్నేహితులు వినోద్ పై విచక్షణారహితంగా దాడి చేయడం జరిగింది . దీంతో తీవ్ర గాయాలైన వినోదును ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు 15 నిమిషాలు ముందే మృతి చెందాడని ధ్రువీకరించారు దీంతో మూడో పట్టణ పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు

# ఆదోని జిల్లా సాధనకై.. రాష్ట్ర సచివాలయంలో భేటీ

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



ఆదోని జిల్లా ఏర్పాటు సాధన కోసం ప్రభుత్వంతో చర్చల కోసం ఆదోని టిడిపి ఇన్ చార్జి మీనాక్షి నాయుడు , కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆద్వర్యంలో కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్ర సచివాలయంలో ఆదోని జిల్లా సాధన జెఏసి నాయకులు కలిసి ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం వినతి పత్రం సమర్పించి చర్చించారు.ఆదోని జిల్లా కోసం గత ఆరేళ్లగా జరుగుతున్న పోరాటం, ఆదోని జిల్లా ఆవశ్యకత గురించిన ఫైలు మంత్రి కి అందజేయటం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పాటు పై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని మంత్రి గారికి జేఏసి నాయకులు స్పష్టం చేశారు. కొత్త జిల్లాల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఆదోని జిల్లా డిమాండ్ వచ్చినందున ప్రస్తుతం ఆదోని జిల్లా ఏర్పాటు విషయం పరిశీలించలేక పోయామని, ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తే మిగతా కర్నూలు జిల్లాను ఎలా సర్దుబాటు చేయాలి అనే విషయం పై అధ్యయనం చేయాలని అన్నారు. కాని ఆదోని ప్రాంత ప్రజల సెంటిమెంటును గౌరవిస్తూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఆదోని జిల్లా ఏర్పాటు తప్పక పరిశీలిస్తామని అన్నారు. మీనాక్షి నాయుడు జిల్లాల పునర్ విభజన మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో ఆదోని జిల్లా ఏర్పాటు పై హామి ఇప్పించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, కోదండ, కృష్ణమూర్తి గౌడ్, రామలింగ, అమరేష్, గణేష్,శేఖర్, వీరేష్, దస్తగిరి, అమరేష్, రాజు, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ప్రకటించాలని.. రాస్తారోకో..!

**మంత్రాలయం, డిసెంబరు 29, ప్రభాతవార్త;**



జిల్లా కేంద్రం కొరకు ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరించేలా రాఘవేంద్రస్వామికి వినతి పత్రం ఇస్తూ జేఏసీ నాయకులు రాజేష్, చిన్నప్రసాద్, చార్లెస్, రంగయ్యలు వినూత్న నిరసన తెలిపారు. ఎమ్మిగనూరు జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదని తెగేసి చెప్పారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేస్తూ మంత్రాలయంలో పర్యటక కేంద్రం చేస్తూ విమానాశ్రయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేయడంతో ఎక్కడికక్కడ భరీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ముందుగా రాఘవేంద్ర సర్కిల్‌లో రాఘవేంద్రస్వామి విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ వినూత్నంగా నిరసన చేశారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంతో పాటు మంత్రాలయం పర్యాటక కేంద్రం చేస్తూ ఇక్కడ ఉన్న ప్రజలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని, ఈ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మించాలన్నారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే అటు ఆదోని ఇటు మంత్రాలయం మధ్యలో ఎమ్మిగనూరు ఉండడం వల్ల పెద్ద నగరంగా ఏర్పడుతుందన్నారు. అన్ని అర్హతలు ఉన్నా ఎమ్మిగ నూరు జిల్లా కావాలని 5 నియోజకవర్గాలు అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. ఆదోని జిల్లాకు ఎలాంటి అడ్డు కాదని ప్రభుత్వం ఈ రెండు నియోజకవర్గాల మౌలిక భౌగోలిక పరిస్థితులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. అనువైన నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లక్షల మంది ఎమ్మిగనూరు జిల్లాకు మద్దతు ఇస్తున్నారన్నారు. స్వచ్ఛమైన వాతావరణం, విశాల మైన రవాణా వ్యవస్థ వేల ఎకరాల్లో ప్రభుత్వ భూమి, కుల మతాల సామరస్యానికి ప్రతీక, వేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతం, పదుల సంఖ్యలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు, రోజుకు రెండు పూటలా తాగునీరు వంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. తక్షణమే ఆ డిమాండ్ల పరిశీలన చేయాలన్నారు. ఎమ్మిగనూరు జిల్లాపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ పాలక పక్షాలకు తీవ్ర నిరసనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉసేని, రంగస్వామి, చిదానంద, లైక్కీరామ్, నాని, బుతకమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిలాశాసనాన్ని పురావస్తు శాఖ స్వాధీనం చేసుకోవాలి : బిసి రాజారెడ్డి

**బనగానపల్లె డిసెంబర్ 29 ప్రభాత వార్త :**





శాలివాహన శకం 1522వ సంవత్సరంకు చెందిన పురాతన శిలాశాసనాన్ని పురావస్తు శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కోరారు. తాను బనగానపల్లె పట్టణ సర్పంచ్ గా పనిచేసిన సమయంలో ఈ పురాతన శిలా శాసనాన్ని సేకరించి గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పార్కు నందు ప్రతిష్ఠించి దానిని తెలుగులో అనువదించడం జరిగిందన్నారు. ఈ శాసనాన్ని పురావస్తు శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని మ్యూజియంలో ఏర్పాటు చేయాలని గతంలో రెండుసార్లు ఉత్తరం ద్వారా వారికి సమాచారం అందించిన ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా వారు స్పందించి ఈ పురాతన శిలాశాసనాన్ని స్వాధీనం చేసుకొని భద్రపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్రీస్తు శకం 1600 సంవత్సరం పెనుగొండ సింహాసనాధిపతులు వెంకటపతి దేవ మహారాయుల గారి సామంతులు అవుకు సంస్థానాధిపతులు తిమ్మరాజయ్య గారి పుత్రుడు బావ రాజు గారి బనగానపల్లె చెన్నకేశవ పెరుమాళ్ళ దివ్య శ్రీ పాద పద్మములకు సమర్పించిన భూ శాసన క్రమము... బనగానపల్లె పరిధిలోని బత్తులూరుపాడు గ్రామము చతుర్ధిశలకు లోనైన 13 పుట్ల ముత్తుం చేను అష్ట భోగములకు ( ఆలయ ధూప దీప నైవేద్యములకు) ఉభయమిచ్చిరి. దీనికి ఆధారమైన ప్రాచీన శిలాశాసనం లోని అక్షరాలు తులు భాషగా తెలియబడుచున్నది అని తెలిపారు. అలాగే యనకండ్ల గ్రామము గత కొన్ని వందల సంవత్సరాల కిందట వెంనకండ్ల గా పిలిచేవారని కాలక్రమంలో యనకండ్ల అంటున్నారన్నారు. ఇప్పటికైనా పురావస్తు శాఖ వారు స్పందించి పురాతన శిలాశాసనాలను భద్రపరచాలని ఆయన కోరారు.

# గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్లను ఆవిష్కరించినరెడ్ క్రాస్ అధ్యక్షురాలు : జిల్లా కలెక్టర్

**నంద్యాల డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి**



29రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన"గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను బొకేలు, కేకులు వంటి సంప్రదాయ పద్ధతులకు బదులుగా మొక్కలు నాటి, విద్యాసామగ్రి అందజేసే విధంగా జరుపుకోవాలని జిల్లాలోని అధికారులకు పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ అధికారుల నుండి సేకరించిన మొక్కలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాటడం, అలాగే సేకరించిన విద్యాసామగ్రిని వసతి గృహాలలోని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) అబ్దుల్ సమీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపిన మధుసూదనశర్మ

**ఆదోనిటౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త;**



ఆదోని నియోజకవర్గం మొత్తం 42 గ్రామాలను కలిపి ఒకే మండలంగా ఉండేదని, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కృషి ఫలితంగా రెండవ మండలంగా ఏర్పాటు జరిగిందని, అందుకే ఎమ్మెల్యే పార్థసారథికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీజేపీ నాయకుడు మధుసూదనశర్మ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇంకా కొన్ని మండలాలను ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉదన్నారు. జిల్లా, మండల పునర్విభజన కమిటీ చైర్మన్ అనగాని సత్యప్రసాద్ తెలియజేయడం శుభపరిణామంగా గుర్తించాలన్నారు. ముమ్ముందు ఎమ్మెల్యే పార్థసారథి అభీష్టం మేరకు నాలుగు మండలాలు, ఆదోని జిల్లా కచ్చితంగా సాధ్యమేనని మధుసూదనశర్మ తెలిపారు. కొత్త మండలం ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశరు.

## ఎంఈఓ మొయినుద్దీన్ సేవలు ఎనలేనివి

**– వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి**

**మంత్రాలయం, డిసెంబరు 29, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండల విద్యాధికారి మొయినుద్దీన్ సేవలు ఎనలేనివని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పరిమళ పాఠశాలలో నిర్వహించిన మొయినుద్దీన్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొయినుద్దీన్ మంత్రాలయం మండల విద్యాధికారిగా ఏడు సంవత్సరాలు తన సేవలు అందించారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినట్లు తెలిపారు. అనంతరం మొయినుద్దీన్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, ఎంఈఓ రాఘన్న, రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్నజాయింట్ సెక్రెటరీ

**బనగానపల్లె డిసెంబర్ 29 ప్రభాత వార్త**



పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కు చెందిన జాయింట్ సెక్రటరి రాజేష్ కుమార్ సింగ్ సోమవారం శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దర్శనార్థం యాగంటి క్షేత్రమునకు చేరుకొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయంనకు చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహధికారి పాండు రంగారెడ్డి ఆలయ ఛైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి యు ఆర్ డి బాలాంజనేయులు అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారికీ పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి జ్ఞాపికను అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ లోకనాథ్ శర్మ దేవేంద్ర శర్మ ప్రవీణ్ శర్మ ఆలయ సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ పంచాయతీ సెక్రటరీ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు సర్వజన వైద్యశాలలో పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం



**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 29: ప్రభాతవార్త :**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నారులకు సురక్షితమైన, నాణ్యమైన శస్త్రచికిత్స సేవలు అందించడంలో పీడియాట్రిక్ సర్జన్ల పాత్ర కీలకమని తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ పుట్టిన ప్రతి బిడ్డకు సురక్షితమైన శస్త్రచికిత్స హక్కు ఉందని, ప్రభుత్వం చిన్నారుల కోసం ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. పీడియాట్రిక్ సర్జరీ హెచ్‌ఓడీ డా. శివకుమార్ విభాగంలో నూతన శిశువుల నుంచి చిన్నారుల వరకు అవసరమైన వివిధ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**: గోనెగండ్ల సీఐగా భాధ్యతలు చేపట్టిన చంద్రబాబు**

**గోనెగండ్ల.డిసెంబరు,29, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండల సిఐగా చాం ద్రబాబు సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న విజయభాస్కర్ బదిలీపై వెళ్లారు.నంద్యాల త్రీటౌన్ పనిచేస్తున్న సీఐ చంద్రబాబు బదిలీ పై గోనెగండ్లకు వచ్చారు.ఈ సందర్భంగా బాధ ్యతలు చేపట్టిన చంద్రబాబు మాట్లాడుతూ డిసెంబరు 31 రాత్రి,జనవరి 1వతేదిననూతన సంవత్సరంవేడుకలు జరుపుకునేవారు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు డిసెంబరు 31 అర్థరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డిజేలు, టపాసులు,పేల్చితే చర్యలు తీసుకుంటామన్నారు.యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం ,రహదారులు బ్లాక్ చేసి వేడుకలు జరుపుకోవడం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డిసెంబరు 31 రాత్రి ఎక్కడ ఉన్నారు విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.మండలంలో ఎవరైన శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అక్రమ ఇసుక,మద్యం,గుట్కా,మట్కా, లాంటి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదున్నారు.

## వెల్దుర్తిలో హిందూ సమ్మేళన కార్యక్రమం

**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తి పశులోని దేవాలయంలో సోమవారం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ నేతలు హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.వారు ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి భారత్‌మాతాకు జై అంటూ నినాదాలు చేశారు.పట్టణంలోని శారదకాన్వెంట్ విద్యార్థినీ, విద్యార్థులు దేశనాయకుల వేషాధారణలో అందరిని అలరించారు. స్థానిక భజనమండలి వారికి దాదాపు 25 మందికి శాలువ, పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ప్రతి ఒక్కరు సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర్ ఆర్ఎస్ఎస్ నేతలు సుబ్బలక్ష్మీనారాయణ,మహిళనేత కృష్ణవేణి,వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షులు శాంతి,సీనియర్ నాయకులు చిన్నబాబు,ఆర్యవైశ్యులు సుప్రియ వెంకటేశ్వర్లు,వెల్దుర్తి ప్రముఖ్ సత్యం,హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హారి సింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

